- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శనివారం
04-04-2026

సంపుటి : 01 సంచిక :13 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Namastey Mahaaprabha

Published From RANGAREDDY తెలంగాణ. RNI NO : TGTEL/26/A0738 VOLUME : 01 ISSUE :13 NAMASTEY MAHAAPRABHA



## భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతాం

- మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది
- మరోమారు నోరు పారేసుకున్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా

ఇస్లామాబాద్, ఏప్రిల్ 03: మహాప్రభ

:పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడు తోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ..రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా -మిగతా 3 లో

## ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్



3

## టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ

# అగ్రగామి

### టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం.

- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం.
- ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది.
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్ ఏప్రిల్ 03: మహాప్రభ

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన -మిగతా 3 లో







### స్కూల్ ఫీజుల నియంత్రణ


## చట్టం చేయాలి

- ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు
- టీఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 03: మహాప్రభ

రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు.

-మిగతా 3 లో



## చెపాక్‌లో చెన్నైకి షాక్..

- సొంతగడ్డపై 'సూపర్ కింగ్స్'కు తప్పని పరాజయం.
- రుద్రరూపం దాల్చిన కింగ్స్ బ్యాటర్లు:
- అయ్యర్, ప్రభ్‌సిమ్రన్ మెరుపులు!
- హ్యాట్రిక్ దిశగా పంజాబ్ కింగ్స్..
- 210 పరుగుల భారీ లక్ష్యం కూడా పంజాబ్‌కు జుజూబీ!

న్యూఢీల్లి ఏప్రిల్ 03: మహాప్రభ

పంతొమ్మిదో సీజన్‌లో ఛేజింగ్ జట్టుకు మరో విజయం. తొలిపోరులో గుజరాత్ టైటాన్స్‌కు చెక్ పెట్టిన పంజాబ్ కింగ్స్ ఈసారి చెన్నై సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసింది. భారీ స్కోర్ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్(50)కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా.. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(43), ప్రియాన్ష్ ఆర్య(39)లు దంచేశారు. ఫలితంగా పంజాబ్ వరసగా రెండో విజయం నమోదు చేయగా.. సొంత మైదానంలో గెలిచి బోణీ కొట్టాలనుకున్న -మిగతా 3 లో



## భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత.
- ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

3

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

- పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం
- నిధులు సమకూర్చాలని సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్ ఏప్రిల్ 03: మహాప్రభ

తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా

-మిగతా 3 లో

## ఢిల్లీలో కంపించిన భూమి..

- ప్రాణ భయంతో పరుగులు తీసిన జనం..!



3

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

- బిజెపిలో రాముడి రాజకీయం
- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్




మంచిర్యాల, ఏప్రిల్ 03: మహాప్రభ

తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా..

-మిగతా 3 లో

## ట్రంప్ 'టారిఫ్' బాంబు

- మరోసారి టారిఫ్ వార్ ప్రకటించిన ట్రంప్
- విదేశీ మందులపై 100 శాతం పన్ను విధింపు!
- ఔషధ రంగంపై ట్రంప్ సర్కార్ కఠిన నిర్ణయం.
- దిగుమతి మందులపై సుంకాల మోత మోగించిన ట్రంప్.



న్యూఢీల్లి ఏప్రిల్ 03: మహాప్రభ

ఒకవైపు ఇరాన్ మీద యుద్ధంతో బిజీగా ఉన్న ట్రంప్.. ఇతర ప్రపంచ దేశాలను సైతం ప్రశాంతంగా వదలడం లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టారిఫ్‌ల మోత మోగిస్తున్న ట్రంప్.. తాజాగా మరోసారి టారిఫ్ వార్‌కి తెరతీశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే.. పేటెంట్ పొందిన మందులపై 100 శాతం పన్ను విధించారు. తాజాగా దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఔషధాలు, ఔషధ ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవడం వల్ల అమెరికా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందన్న ట్రంప్.. అందుకే వాటిపై నూరు శాతం సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ నిర్ణయం భారతీయ ఫార్మా కంపెనీలపై ఏ విధంగా ఉండనుందంటే.. అయితే ట్రంప్ విధించిన సుంకాల నుంచి కొన్ని కంపెనీలకు మినహాయింపు దక్కనుంది. ఇంతకూ ఆ కంపెనీలు ఏవంటే.. 'మోస్ట్ ఫేవర్డ్' కింద ఒప్పందం చేసుకున్న కంపెనీలు. ఏంటీ ఒప్పందం అంటే.. సదరు కంపెనీలు అమెరికాలోనే ఉత్పత్తి కేంద్రాల్ని ఏర్పాటు చేసినా.. లేదా ఏర్పాటు చేస్తామని ఒప్పందం చేసుకున్నా.. ఆ కంపెనీలకు ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుంది.

-మిగతా 3 లో

## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం



### ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం

- కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్
- తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా
- ఇది క్షమించరాని మహాపరాధం...ప్రజలను మోసం చేసే యత్నం
- సీఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 03: మహాప్రభ

కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ -మిగతా 3 లో


## అమెరికా రక్షణ బడ్జెట్.. రూ 139 లక్షల కోట్లు !

**ఇరాన్ యుద్ధం వేళ భారీగా పెరిగిన పద్దు**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 03: మహాప్రభ**
ఇరాన్‌తో యుద్ధం, ప్రపంచ భద్రతా బాధ్యతలతో ఖర్చులను తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో 2027 సంవత్సరానికిగాను 1.5 ట్రిలియన్ డాలర్ల (రూ.139 లక్షల కోట్లు) భారీ రక్షణ బడ్జెట్‌ను ఆమోదించాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం చట్టసభ సభ్యులను కోరారు. సైనిక కార్యకలాపాలను కొనసాగించడానికి, క్షీణించిన ఆయుధ నిల్వలను పునర్నిర్మించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నందున ఈ ప్రతిపాదన ఒక్క సంవత్సరంలోనే పెంటగాన్(రక్షణ శాఖ) వ్యయాన్ని 40 శాతానికి పైగా పెంచుతుంది.ఇది రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత భారీ పెరుగుదల కానున్నది. అమెరికన్ కాంగ్రెస్ రహస్య సమావేశాలను అమెరికా మీడియా ఉటంకిస్తూ ఇరాన్ యుద్ధానికి రోజుకు 200 కోట్ల డాలర్ల వరకు ఖర్చవుతున్నదని పేర్కొంది. దీర్ఘకాలిక పునర్నిర్మాణం, పునఃసరఫరా ఖర్చులను పరిగణనలోకి తీసుకోకముందే ఈ భారం ఎంత తీవ్రంగా ఉందో ఇది స్పష్టం చేస్తున్నది. యుద్ధ సమయంలో సామాజిక కార్యక్రమాలకు నష్టం వాటిల్లినా సరే సైనిక పెట్టుబడికే ప్రాధాన్యత ఇవ్వాలని వాదిస్తూ ట్రంప్ రక్షణ పెంపును అత్యవసరమైనదిగా పేర్కొన్నారు

## భారత్‌కు వస్తున్న చమురు ట్యాంకర్ చైనాకు మళ్లింపు




**న్యూఢిల్లీ: ఏప్రిల్ 03: మహాప్రభ**
అమెరికా ఆంక్షలకు గురైన ఇరాన్ ముడి చమురు తీసుకెళ్తున్న ఒక చమురు ట్యాంకర్ ప్రయాణం మధ్యలో దారి మళ్లించుకొని భారత్‌కు కాకుండా చైనా దారి పట్టింది. గత ఏడేండ్లలో ఇలా జరగడం ఇది తొలిసారి. నౌకల కదలికలను పర్యవేక్షించే ఓ సంస్థ కథనం ప్రకారం.. పింగ్ షన్ అనే ట్యాంకర్ ఈ వారం ప్రారంభంలో గుజరాత్‌లోని వడినార్‌కు రావాల్సి ఉంది. అయితే అది చైనాలోని డాంగ్‌ఇంగ్‌ను గమ్య స్థానంగా చేసుకొన్నట్టు సంకేతాలను పంపుతున్నది.చాలా వాణిజ్య నౌకలకు తప్పనిసరి అయిన ట్రాకింగ్ వ్యవస్థ ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ సూచించే గమ్యస్థానమే అంతిమమైనదని.. ప్రయాణ సమయంలో అది ఎప్పుడూ మారకపోవచ్చని ఎలాంటి నిర్ధారణ లేదు. ఇటీవల అమెరికా చమురు కొనుగోళ్లపై ఆంక్షలు ఎత్తేసిన నేపథ్యంలో భారత రిఫైనరీలు ఇరాన్ చమురును కొనుగోలు చేసి సముద్ర మార్గంలో తెప్పించుకొనే అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాయి.

## విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లో తేడాలు



**చెన్నై, ఏప్రిల్ 03: మహాప్రభ**
తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎన్నికలకు ముందే ఒక నియోజకవర్గాన్ని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లో ఆయన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్‌లలో పోటీ చేస్తూ నామినేషన్లు వేశారు. అయితే ఎన్నికల అఫిడవిట్‌ల్లో తేడాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.పెరంబూర్‌లో సమర్పించిన అఫిడవిట్‌లో తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని పేర్కొనగా, తిరుచ్చి అఫిడవిట్‌లో తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్టు పేర్కొన్నారు. అలాగే బ్యాంక్ ఖాతాలకు సంబంధించి ఇచ్చిన సమాచారం వేర్వేరుగా ఉన్నాయి. ఇలా ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం, వాస్తవాలను దాచిపెట్టడం ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం తీవ్రమైన ఉల్లంఘన కిందకు వస్తుందని, ఈ క్రమంలో ఆయన నామినేషన్‌ను తిరస్కరించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు.

## చైనా భారీ రాకెట్ ప్రయోగం విఫలం



**హైదరాబాద్: ఏప్రిల్ 03: మహాప్రభ**
చైనా భారీ రాకెట్ ప్రయోగం విఫలమైంది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9కు పోటీగా తియాన్‌లాంగ్-3 రాకెట్‌ను శుక్రవారం ఆ దేశం ప్రయోగించింది. కానీ అసాధారణ సమస్యతో ఆ రాకెట్ విఫలమైనట్లు చైనా వెల్లడించింది. బీజింగ్‌లోని స్పేస్ పయనీర్ అనే ప్రయివేటు సంస్థ తియాన్‌లాంగ్-3ని రూపొందించింది. "ప్రయోగ సమయంలో రాకెట్ ఒక అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంది. ఈ కారణంగా ప్రయోగం విఫలమైంది. దీనికి గల కచ్చితమైన కారణంపై దర్యాప్తు జరుగుతోంది." అని స్పేస్ పయనీర్ సంస్థ పేర్కొంది.

# ఇరాన్ సైనిక బలం తగ్గలేదు..

**-అమెరికా నిఘా అధికారుల అంచనా**
**-క్షిపణి లాంచర్లు సగం ఉన్నాయి**
**-వేలాది డ్రోన్లు చెక్కుచెదరలేదు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03: మహాప్రభ**
అమెరికా, ఇజ్రాయెల్ వారాల తరబడి దాడులు చేస్తున్నప్పటికీ ఇరాన్ సైనిక సామర్థ్యాల్లో గణనీయమైన భాగం చెక్కుచెదరకుండా ఉందని ఇటీవలి అమెరికా నిఘా అంచనాలను ఉటంకిస్తూ సీఎన్ఎన్ వార్తాకథనం పేర్కొన్నది. ఇరాన్ క్షిపణి లాంచర్లలో దాదాపు సగం ఇప్పటికీ పనిచేస్తున్నాయి లేదా తిరిగి పొందగలిగే పరిస్థితిలో ఉన్నాయి. ఇరాన్ ఆయుధాగారంలో దాదాపు 50 శాతం వేలాది ఏకదిశ దాడి డ్రోన్లు అందుబాటులో ఉన్నాయి. దాడుల తర్వాత కొన్ని క్షిపణి లాంచర్లు భూమిలో కూరుకుపోయి ఉండవచ్చు లేదా తాత్కాలికంగా అందుబాటులో లేకుండా పోయి ఉండవచ్చు. కాని అవి ధ్వంసం కాలేదు అని సీఎన్ఎన్ తెలిపింది. ఇరాన్ ఇప్పటికీ మొత్తం ప్రాంతాన్ని అల్లకల్లోలం చేయగలిగే స్థితిలోనే ఉందని వర్గాలను ఉటంకిస్తూ సీఎన్ఎన్ పేర్కొన్నది.
ఈ వారంలో ఇరాన్ లోపలి 12,300కు పైగా లక్ష్యాలపై అమెరికా సెంట్రల్ కమాండ్ దాడి చేసింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని తగ్గించి, సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ, జాతీయ భద్రతా కమాండర్ అలీ లారీజానీతోసహా సీనియర్ నాయకులను అంతం చేసింది. అయినప్పటికీ ఇరాన్ వద్ద భారీ సంఖ్యలో క్షిపణులు సహా గణనీయమైన స్థాయిలో ఆయుధాలు ఉన్నట్లు అమెరికా నిఘా అధికారులు అంచనా వేశారు. ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనకు భిన్నంగా ఉంది. ఇరాన్‌లో క్షిపణులు, డ్రోన్లను దాదాపు నిర్మూలించామని, చాలా తక్కువ సంఖ్యలో క్షిపణి లాంచర్లు మిగిలి ఉన్నాయని ట్రంప్ పలుసార్లు తెలిపారు. ఇరాన్‌లోని విస్తృతమైన సొరంగ వ్యవస్థలు, సంచార ప్రయోగ వేదికలు దాడుల ప్రభావాన్ని పరిమితం చేశాయని సీఎన్ఎన్ పేర్కొన్నది. దాడుల తర్వాత ప్రయోగ వాహనాలను వేగంగా తరలించవచ్చని, దీనివల్ల వాటిని గుర్తించడం, ధ్వంసం చేయడం కష్టమవుతుందని వార్తా కథనం తెలిపింది. హెర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకా రవాణాకు ముప్పు కలిగించడంలో కీలక పాత్ర పోషించే తీర రక్షణ క్రూయిజ్ క్షిపణులు కూడా చాలా వరకు చెక్కుచెదరలేదని కూడా అధికారులు భావిస్తున్నారు.

**పెంటగాన్ ఖండన**
అయితే నిఘా అధికారుల అంచనా నివేదికను అమెరికా అధికారులు ఖండించారు. ఇరాన్ సైన్యం నాశనమైందని, బాలిస్టిక్ క్షిపణి, డ్రోన్ దాడులు 90 శాతం తగ్గాయని వైట్ హౌస్ అధికార ప్రతినిధి సీఎన్ఎన్‌కు తెలిపారు. రక్షణ శాఖ కార్యాలయం(పెంటగాన్) ప్రతినిధి షాన్ పార్నెల్ ఈ నివేదికను పూర్తిగా తప్పు అని పేర్కొంటూ ఇరాన్ సామర్థ్యాలను నాశనం చేయడంలో అమెరికా దళాలు నిర్ణీత సమయం కంటే చాలా ముందున్నాయి అని చెప్పారు. ఇరాన్ దాడులు గణనీయంగా తగ్గాయని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా అన్నారు.

## పాక్‌లో పశువుల పేడపై పన్ను!.

**-ప్రభుత్వంపై విపక్షాల ధ్వజం**
**-ఆదాయం కోసం రైతులపై భారమా?**



**ఇస్లామాబాద్:ఏప్రిల్ 03: మహాప్రభ**
పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం త్వరలో ఆవులు, బర్రెలు పెంచుకోవడంపై పన్ను వేసే అవకాశం ఉన్నది. స్థానిక వార్త పత్రిక డైలీ టైమ్స్ కథనం ప్రకారం మరియం నవాజ్ సర్కారు ప్రతి పశువుకూ రోజుకు 30 పాకిస్థానీ రూపాయల రుసుమును చెల్లించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉన్నది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని ప్రోత్సహించే 'సుత్రా పంజాబ్' బయో గ్యాస్ కార్యక్రమంలో భాగంగా పశువుల యజమానుల నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. దీనిపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ రుసుమును 'పేడ పన్ను'గా అభివర్ణించాయి.ఇప్పటికే సాగు ఖర్చులు, ద్రవ్యోల్బణంతో దెబ్బ తిన్న రైతుల నుంచి పన్ను రూపంలో డబ్బులు పిండుకొనేందుకు ప్రభుత్వం వేసిన ఎత్తుగడ అని విమర్శించాయి. అయితే 168 పశువుల కాలనీల్లోని 50 లక్షల పశువుల యజమానుల నుంచి ఈ పన్ను వసూలు చేసేందుకు మరియం ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. దీని ప్రకారం ప్రతి పశువుకు ప్రతి రోజూ పన్ను విధిస్తారు. ఈ మొత్తాన్ని బయో గ్యాస్ తయారీకి వినియోగిస్తారు.

## పాక్‌లో లీటర్ పెట్రోల్ రూ 458!


**హైస్పీడ్ డీజిల్ రేట్ రూ 520**
**ఇరాన్ యుద్ధం వేళ భారీగా రేట్ల పెంపు**



**ఇస్లామాబాద్: ఏప్రిల్ 03: మహాప్రభ**
పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న వేళ పాకిస్థాన్ ప్రభుత్వం శుక్రవారం పెట్రో ధరలను భారీగా పెంచింది. పెట్రోల్ ధరలను 43 శాతం, హైస్పీడ్ డీజిల్ ధరలను 50 శాతం పెంచింది. దీంతో పెట్రోల్ రేటు రూ.458.41కి చేరుకోగా, హైస్పీడ్ డీజిల్ రేటు రూ.520.35కి చేరుకుంది.ఇక కిరోసిన ధర రూ.34 పెరిగి రూ.457.80కి చేరింది. ఇది చాలా కఠిన నిర్ణయమని, సబ్సిడీలకు అత్యంత కీలక రంగాలకు పరిమితం చేసి, ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్థిరత్వం పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పెట్రోలియం శాఖ మంత్రి అలీ పర్వేజ్ మాలిక్ తెలిపారు. అయితే మోటర్ సైకిళ్ల యజమానులకు మాత్రం లీటర్‌కు రూ.100 చొప్పున రాయితీ అందించాలని నిర్ణయించినట్టు చెప్పారు

# 6వ తరగతి నుంచి త్రిభాషా విధానం..


**-సీబీఎస్ఈ కీలక నిర్ణయం**
**-తొమ్మిదో తరగతికి గణితం, సైన్స్‌లో రెండు స్థాయిలు**
**-2026-27 విద్యా సంవత్సరం నుంచి సిలబస్‌లో అమలు**




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03: మహాప్రభ**
సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) తన కొత్త పాఠ్యప్రణాళికను శుక్రవారం విడుదల చేసింది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి నుంచి త్రిభాషా విధానాన్ని, 9వ తరగతికి గణితం, సైన్స్‌కు రెండు స్థాయిల విధానాన్ని దశలవారీగా అమలుచేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. భాషలను ఆర్1, ఆర్2, ఆర్3 అనే మూడు దశల వారీగా ఒక క్రమబద్ధమైన ఫ్రేమ్ వర్క్ ద్వారా నిర్వహిస్తారు. కొత్త జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్(ఎన్‌సీఎఫ్) సిఫార్సుల ప్రకారం ఈ మూడు భాషల్లో రెండు భారతదేశానికి చెందినవై ఉండాలి.బహుభాషా విద్యను బోర్డు దశల వారీగా అమలు చేయడంలో భాగంగా 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి నుంచే మూడవ భాషను తప్పనిసరి చేయడం జరుగుతుంది అని బోర్డు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అదే భాషల విధానాన్ని అనుసరించడం వాంఛనీయమే అయినప్పటికీ విదేశీ పాఠశాలల నుంచి తిరిగి వచ్చే విద్యార్థులకు 8వ లేదా 9వ తరగతి వరకు అభ్యసించిన మూడవ భాష దేశీయ పాఠశాలల్లో అందుబాటులో లేని పక్షంలో అటువంటి అసాధారణ పరిస్థితుల్లో నిబంధనల ప్రకారం మినహాయింపు ఇవ్వవచ్చని ఆయన చెప్పారు. అయితే అటువంటి విద్యార్థులు నిర్దేశించిన మొత్తం సబ్జెకులను తప్పనిసరిగా చదవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి రెండు స్థాయిల విధానాన్ని ప్రవేశపెట్టడంతో గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో ఓ ప్రధాన నిర్మాణాత్మక మార్పు రానున్నది.

# భారత్‌కు మరింత చమురు సరఫరా..

**-హామీ ఇచ్చిన రష్యా..**
**-ఇండియాలో రష్యా నేత పర్యటన**



**న్యూఢిల్లీ: ఏప్రిల్ 03: మహాప్రభ**
: పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఇండియా చమురు కొరతను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇండియాకు మరింత చమురు సరఫరా చేయాలని రష్యా నిర్ణయించింది. ఆయిల్, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) సరఫరాను పెంచబోతున్నట్లు రష్యా శుక్రవారం ప్రకటించింది. రష్యా మొదటి డిప్యూటీ ఛైర్మన్ డెనిస్ మాంటురోవ్ ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా చమురు సరఫరాపై హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత అవసరాలకు సరిపడా చమురును అందించే సత్తా రష్యన్ కంపెనీలకు ఉందని, చమురు ఉత్పత్తి పెంచుతామని డెనిస్ అన్నారు. ఈ అంశంపై ఇండియాలోని రష్యన్ ఎంబసీ కీలక ప్రకటన చేసింది. దీని ప్రకారం.. రష్యా గత ఏడాది చివరినాటికి మినరల్ ఫెర్టిలైజర్స్ సరఫరాను 40 శాతం పెంచింది. భవిష్యత్తులో భారత అవసరాలకు అనుగుణంగా మరింత పెంచేందుకు సిద్ధంగా ఉంది. అణుశక్తి అంశంలో రష్యా, ఇండియా తమ భాగస్వామ్యాన్ని పెంచుకుంటున్నాయి. దీనిలో భాగంగానే కుడంకులామ్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ కోసం పవర్ యూనిట్స్ నిర్మిస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇరు దేశాలు కలిసి సంయుక్తంగా యూరియా ఉత్పత్తి ప్రాజెక్టును ప్రారంభించబోతున్నాయి. అణుసహకారంలో కూడా ఇరు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. పరిశ్రమలు, అంతరిక్షం, విద్య, ఇన్నోవేషన్, వాణిజ్యం, టెక్నాలజీ, ఖనిజాలు వంటి అంశాల్లో కూడా రెండు దేశాలు మరింతగా కలిసి పని చేయాలని నిర్ణయించాయి.

## భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతాం

మొదటి తరువాయి

దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

మొదటి తరువాయి

ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

## చెపాక్‌లో చెన్నైకి షాక్..

మొదటి తరువాయి

సూపర్ కింగ్స్‌కు నిరాశే మిగిలింది.ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ రెండో మ్యాచ్‌లోనూ కంగుతిన్నది. భారీ స్కోర్ కొట్టినా పంజాబ్ కింగ్ టాపార్డర్‌ను కట్టడి చేయడంలో బౌలర్లు విఫలమవ్వడంతో సొంత గడ్డపై చతికిలపడింది సీఎస్కే. 210 పరుగుల భారీ ఛేదనలో ఇంప్యాక్ట్ సబ్ ప్రియాన్ష్ ఆర్య(39) ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించాడు. ఖలీల్ అహ్మద్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో 4, 6 బాదిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. వరసగా 4, 6, 4తో మ్యాట్ హెన్రీ(2-54)కి చుక్కలు చూపించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్(43)తో కలిసి సీఎస్కే బౌలర్లపై ఎదురుదాడితో ప్రియాన్ష్ పంజాబ్ స్కోర్ బోర్డును ఉరికించాడు. చితక్కొడుతున్న ప్రియాన్ష్‌ను హెన్రీ బౌల్డ్ చేయడంతో 61 పరుగుల వద్ద తొలి వికెట్ పడింది. ఆ తర్వాత కూపర్ కొన్నొల్లి(36)తో సమన్వయం లోపంతో ప్రభ్‌సిమ్రన్ రనౌటయ్యాడు. శ్రేయాస్ అయ్యర్(50)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాలనుకున్న కొన్నొల్లిని అన్షుల్ కంభోజ్ ఫుల్‌టాస్‌తో బోల్తా కొట్టించాడు. నేహల్ వధేరా(10) జతగా దూకుడు పెంచిన అయ్యర్ అర్ధ శతకం తర్వాత ఔటయ్యాడు. అప్పటికీ పంజాబ్ విజయానికి 24 రన్స్ కావాలి. హెన్రీ ఓవర్లో వధేరా ఔట్ కాగా.. మార్కస్ స్టోయినిస్(9), శశాంక్ సింగ్(14)లు లాంఛనం పూర్తి చేశారు. మరో 8 బంతులు ఉండగానే 5 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును పంజాబ్ చిత్తు చేసింది. గత ఎనిమిదో మ్యాచుల్లో ఏడో విజయంతో సీఎస్కేపై పంజాబ్ తమ ఆధిపత్యం చాటుకుంది.

**కుర్రాళ్లు కుమ్మేయగా**

సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ కుర్రాళ్లు కుమ్మేశారు. చెపాక్‌లో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఆయుష్ మాత్రే(73) అర్ధ శతకంతో కదం తొక్కగా.. పంజాబ్ కింగ్స్ బౌలర్లకు సర్ఫరాజ్ ఖాన్(32) దడ పుట్టించాడు. మాత్రే మెరుపులతో డీలా పడిన ప్రత్యర్థిని డెత్ ఓవర్లలో శివం దూబే(45 నాటౌట్) మరింత కుంగదీసేలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ ముగ్గురి విధ్వంసంతో రెండొందలు కొట్టని చెన్నై.. భారీ స్కోర్‌తో పంజాబ్‌కు సవాల్ విసిరింది.

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

మొదటి తరువాయి

ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

## ఢిల్లీలో కంపించిన భూమి..

**ప్రాణ భయంతో పరుగులు తీసిన జనం..!**



ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలో భూమి ఒక్కసారిగా కంపించింది. ఢిల్లీ -- ఎన్‌సీఆర్‌తో పాటు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భూకంపం (ఋఖతీష్ట్రనఋఎవ) సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 9.50 పీఎం(మాగ్నిట్యూడ్ ఎర్త్‌క్వేక్)గా నమోదైంది. భూమి కంపించడంతో ఇళ్లు, ఆఫీసుల నుంచి జనం ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు.ఢిల్లీతో సహా పంజాబ్‌లోని నోయిడా, ఛండీగఢ్, లూధియానాలో భూకంపం ప్రకంపనలు రేపింది. పూంచ్, శ్రీనగర్, ఉదమ్‌పూర్, జమ్ము కశ్మీర్‌లోనూ భూమి స్వల్పంగా కంపించింది. కొన్ని సెకన్ల పాటు తమ నివాసాలు ఊగిపోయాయని, ఇంట్లోని వస్తువులు కింద పడిపోయాయని.. తాము చాలా భయపడ్డామని కొందరు స్థానికులు తెలిపారు. అయితే.. భూకంపం కేంద్ర, తరంగాల ప్రభావం.. భూకంపం తీవ్రత గురించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

మొదటి తరువాయి

అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్‌ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

-వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట
-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేద
-అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**గువాహటి,**

చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్థవంతంగా అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం

-అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
-శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత.
-ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది
-విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం,

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.

ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరెటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

మొదటి తరువాయి

కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు.

## ట్రంప్ 'టారిఫ్' బాంబు

మొదటి తరువాయి

వాటి పేటెంట్, ఇతర ఉత్పత్తులపై టారిఫ్ విధింపు ఉండదు. ఒప్పందం చేసుకోని కంపెనీలు మాత్రం సుంకాలు చెల్లించాల్సిందే.. తొలుత 20 శాతం.. తర్వాతి నాలుగేళ్లలో 100 శాతం వరకు టారిఫ్స్ అమలు చేస్తామని వైట్ హౌస్ వెల్లడించింది.ఈ నూతన సుంకాలను అమలు చేసేందుకు కొంత గడువు ఇచ్చింది. దీనిలో భాగంగా చర్చలు జరిపేందుకు పెద్ద ఫార్మా కంపెనీలకు ముందుగా 120 రోజులు.. మిగతా సంస్థలకు 180 రోజుల గడువు ఇచ్చింది. ఏయే కంపెనీలపై ఈ ప్రభావం పెద్ద మొత్తంలో పడుతుందో స్పష్టత లేదు. ఇప్పటికే కొన్ని కంపెనీలు చర్చలు జరిపి.. డీల్స్‌పైన సంతకాలు కూడా చేసినట్లు తెలుస్తోంది.

## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

మొదటి తరువాయి

ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్ధాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు.

# సంపాదకీయం

## ఒంటరి ట్రంప్!



డోనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ అనే పందుగాడి దెబ్బతగిలింది. మైండ్ బ్లాక్ లేదా బ్లాంక్ (పనిచేయటం మానింది లేదా ఖాళీ) అయినట్లు కనిపిస్తోంది. బుధవారం నాడు అతగాడి మాటలను చూస్తే ఎవరికైనా అదే అనిపిస్తుంది, కనిపిస్తుంది. దాడులను ఎప్పుడు నిలిపివేస్తారో, అసలు ఇరాన్‌తో ఏ అంశాలపై ఒప్పందాన్ని అమెరికా కోరుకుంటున్నదో బుర్రవున్న వారికెవరికీ అర్ధం కావటం లేదు. పొంతన లేని మాటలు. ఇరాన్ అణుకార్యక్రమాన్ని ధ్వంసం చేస్తా అన్నాడు, ఇప్పుడు అది శుద్ధి చేసిన యురేనియంతో తనకు పనిలేదంటాడు. ఒప్పందం కుదిరినా లేకున్నా దాడులు నిలిపివేస్తానంటాడు. కీలక లక్ష్యాల సాధనకు దగ్గరలో ఉన్నామని చెబుతాడు, పూర్తి చేశామంటాడు, అయినా ఇంకా రెండు మూడు వారాలు దాడులు కొనసాగుతాయని మాట్లాడటాన్ని చూస్తే బుర్ర ఖరాబైందన్నది స్పష్టం. నాటో దేశాల మీద విరుచుకుపడిన ట్రంప్ అవి ఏకం కావటానికి పుణ్యం కట్టుకున్నాడు. అమెరికాతో పని లేకుండానే హోర్ముజ్ జలసంధి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు నాటోలోని 35 దేశాలు నడుంకట్టాయి. ఆ ప్రయత్నం ఫలిస్తుందా లేదా అన్నది పక్కన పెడితే తమను కాగితపు పులి, తాను లేకపోతే నాటో లేదన్న ట్రంప్ ఆపహాస్యపు మాటలతో ఇప్పటి వరకు మొద్దు బారిన నాటో చర్మం స్పందిస్తున్నట్లు కనిపిస్తున్నది. తన పౌరులను ఉద్దేశించి బుధవారం నాడు చేసిన ప్రసంగంలో కొత్త విషయాలేమీ లేవు. రెండు మూడువారాల్లో ఇరాన్‌పోరు ముగుస్తుంది. కీలక లక్ష్యాల సాధన ముగింపు దశలో అమెరికా మిలిటరీ ఉంది. భవిష్యత్‌లో హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు దిగుమతులు చేసుకోము. శాంతి ఒప్పందానికి ఇరాన్ ముందుకు రాకపోతే దాని విద్యుత్ కేంద్రాలను నాశనం చేస్తాం. రాతియుగం కాలం నాటికి ఇరాన్‌ను వెనక్కు నెడతాం. ఇవీ ట్రంప్ ప్రసంగ ముఖ్యాంశాలు అనేక ప్రశ్నలు, సందేహాలకు ఎలాంటి సమాధానం లేదు. ఇతరుల కోసమే తాము దాడులు చేస్తున్నట్లు గతంలో చెప్పిన ట్రంప్ ఇప్పుడు తమకు చమురు అవసరం లేదని ఎవరికి కావాలంటే వారు చూసుకోవాల్సిందే అని తేల్చి చెప్పాడు. బడాయి, పోసుకోలు కబుర్లుగాకపోతే దాడులు చేయాలని అసలు ట్రంప్‌ను ఏ దేశం కోరింది? ఒప్పందానికి టెహరాన్ తహతహ లాడుతోందన్న ట్రంప్ మాటలను ఇరాన్ అపహాస్యం చేసింది. దాని మిలిటరీ శక్తిని నాశనం చేశామని చెప్పిన ట్రంప్ ప్రసంగం ముగిసిన వెంటనే పెద్ద ఎత్తున ఇజ్రాయిల్, గల్ఫ్‌లో అనేక కేంద్రాలపై క్షిపణుల ప్రయోగం జరిగింది. ఆయా ప్రభుత్వాల మీద వత్తిడి తెచ్చే ఎత్తుగడలలో భాగంగా తాము అమెరికా, ఐరోపా, ఇరుగు పొరుగుదేశాల పౌరులకు వ్యతిరేకం కాదని ఇరాన్ అధ్యక్షుడు మసూదు పెజెషకియాన్ ప్రకటించాడు. అదిరింపులు బెదిరింపులతో ఇరాన్‌ను దారికి తెచ్చుకోలేమన్న ఇంగిత జ్ఞానం నెలరోజుల దాడుల తరువాత కూడా ట్రంప్‌కు కలగలేదు. 'మన దేశానికి ముప్పు తప్పించేందుకు అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటైన ఇరాన్ మీద 32 రోజులుగా దాడులు చేస్తున్నామని, ఇంకా కొనసాగినా భరించాల్సిందే' అన్నట్లు తన 19 నిమిషాల ప్రసంగంలో ట్రంప్ చెప్పాడు. ఇంధన ధరల పెరుగుదలతో సాధారణ పౌరుల నుంచి తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో దీనికి కారణం ఇరానే అని జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నించాడు. అసలు దాడులను ప్రారంభించింది తానే అన్న చిన్న విషయం కూడా తెలియనంత అమాయకంగా అక్కడి పౌరులున్నారా? ట్రంప్ ఉపన్యాసం అమెరికన్లకు ఇబ్బందికరంగా, అసంగతంగా, ఆందోళనకు గురిచేసేదిగా ఉందని, తమ విజయం గురించి చేసిన ప్రసంగంలా ఉందని ఇరాన్ చూస్తున్నదనే వ్యాఖ్యలు వెలువడ్డాయి. ట్రంప్ చర్యలు మన ప్రధాని నరేంద్రమోడీకి ఇంకా జ్ఞానోదయం కలిగించినట్లు లేదు. కానీ, గతంలో అనేక దుర్మార్గాల్లో భాగస్వాములైన నాటో దేశాలకు కనువిప్పు కలిగించినట్లు చెప్పవచ్చు. తోడు దొంగల మధ్య పంపకాల్లో తేడాలు వచ్చినపుడు కీచులాడుకుంటారు, తిరిగ ఒక్కటౌతారు, అలాగే నాటో దేశాల వైఖరిని కూడా చెప్పలేం గానీ ఇరాన్ విషయంలో మాత్రం ఇప్పటి వరకు స్పష్టంగా ఉన్నాయి. నాటో నుంచి వైదొలుగుతామని ట్రంప్ బెదిరించాడు, అదే జరిగితే ఏం చేయాలనే మల్లగుల్లాలు ఆ కూటమిలో మొదలయ్యాయి. మన ఖర్చు మనమే పెట్టుకుంటున్నపుడు అమెరికా పెత్తనం ఏమిటన్నది కూడా ఆ దేశాల్లో ఉన్నది. అమెరికాతో తెగతెంపులు చేసుకోవటం ఐరోపాకు అంత తేలిక కాదు. ఒక వేళ నాటో విచ్ఛిన్నమైతే తమ భద్రత గురించి కొన్ని దేశాలు ఇప్పటికే ఆలోచిస్తున్నాయని వార్తలు. అమెరికా యుద్ధ విమానాలకు తమ గగనతలాన్ని వినియోగించుకొనేందుకు వీల్లేదని కొన్ని నాటో దేశాలు స్పష్టం చేశాయి. తమ మౌలిక ప్రయోజనాలకే ముప్పు వస్తుందనుకుంటే అమెరికన్ సామ్రాజ్యవాదులు రంగంలోకి దిగి అవసరమైతే ట్రంప్‌ను ఇంటికి సాగనంపినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే అతన్ని నమ్ముకున్న నరేంద్రమోడీ వంటివారి సంగతేమిటి? రాముడేం చేస్తాడో మరి!!

# జప్తి లింగారెడ్డిపల్లిలో వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక – ఏప్రిల్ 03 (మహాప్రభ)**

సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళ గృహప్రవేశ కార్యక్రమం లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు... ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు బట్టికారి రమ్య బాల్ నర్సాగౌడ్, బట్టి కారి లావణ్య స్వామి గౌడ్, తెలియజేశారు. కొత్త ఇంటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని



లబ్ధిదారులను అభినందించారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల మనిషి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తొగుట సర్పంచ్ పగాల శోభ కొండల్ రెడ్డి, జుశ – వీరా గంట రేణుక రవీందర్, ఎల్లారెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ బూర అనిత నర్సింలు గౌడ్, సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, గ్రాజూ డైరెక్టర్ నారాయణరెడ్డి, రాజా మాజీ సర్పంచ్ చెలివేరి రాంరెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, బూస నిరంజన్ రెడ్డి, పంది రాజు, కూచి మైపాల్ రెడ్డి, తొలి పేట ప్రసాద్ రెడ్డి, కుల మైపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి పంది రాజు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెశీగుల సాయికుమార్, సర్పంచ్ బక్క కనకయ్య ఉపసర్పంచ్ నూనె శ్యామల, వార్డు మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి తాళ్లపల్లి సర్పంచ్ నీల ప్రభాకర్

**దుబ్బాక – ఏప్రిల్ 03 (మహాప్రభ)**

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలకు ఆకర్షితులై, దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తోడ్పడుతూ తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ మాట్లాడుతూ దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల మద్దతు



పెరుగుతోందని, నీల ప్రభాకర్ చేరికతో పార్టీ మరింత శక్తివంతమై విజయ దశగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ దుబ్బాక మరియు మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొంగరి రవి , బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, బేగంపేట గ్రామ సర్పంచ్ అన్న బోయిన చంద్రశేఖర్, తాళ్లపల్లి ఉప సర్పంచ్ పాతూరి నవీన్ గౌడ్, నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్ , మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, జంగంపల్లి ఉపసర్పంచ్ రామగుల్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రామాయంపేట 'సింగపూర్ బేకరీ'లో పురుగుల కేక్!

**- పుట్టినరోజు వేడుకల్లో చేదు అనుభవం**
**- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**

**రామాయంపేట, ఏప్రిల్ 03: మహాప్రభ**


కాసుల కక్కుర్తికి సామాన్యుల ఆరోగ్యం బలైపోతోంది. రంగురంగుల డెకరేషన్లు, మిరుమిట్లు గొలిపే లైట్ల వెనుక కుళ్ళిన ఆహార పదార్థాల దందా సాగుతోంది. రామాయంపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న సింగపూర్ బేకరీ యజమాన్యం బరితెగింపు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

పుట్టినరోజు అంటే ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి స్నేహితులతో సంబరాలు చేసుకోవాల్సిన సమయం. కానీ, ఆ అమ్మాయిలకు మాత్రం అది ఒక చేదు అనుభవాన్ని మిగిల్చింది. సింగపూర్ బేకరీలో కొనుగోలు చేసిన కేక్ కట్ చేయగా, అందులో పురుగులు, బూజు బయటపడటంతో వినియోగదారులు విస్మయానికి గురయ్యారు.

**పుట్టినరోజు వేడుకల్లో చేదు అనుభవం**

మండల పరిధిలోని అర్ వెంకటాపురం గ్రామానికి చెందిన, నితీష, రజిత, శ్రీలేఖ అనే ముగ్గురు అమ్మాయిలు తమ మిత్రురాలు భూమ అఖిల పుట్టినరోజును పురస్కరించుకుని వేడుకలు జరపాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా రామాయంపేట పట్టణ బస్టాండ్ సమీపంలో ఉన్న 'సింగపూర్ బేకరీ' లో కేక్ కొనుగోలు చేశారు.



అనంతరం, పట్టణంలోని అఖిల నివాసానికి చేరుకుని, ఆనందంగా కేక్ కట్ చేశారు. కేక్ కట్ చేయగానే లోపల ఉన్న దృశ్యాన్ని చూసి ఆ అమ్మాయిలు షాక్‌కు గురయ్యారు. కేక్ లోపల భాగమంతా పూర్తిగా కుళ్ళిపోయి, బూజు పట్టి ఉంది. అంతటితో ఆగకుండా అందులో పురుగులు పాకుతూ, భరించలేనంత దుర్వాసన రావడంతో వేడుక కాస్తా ఆందోళనగా మారింది. వెంటనే సదరు బేకరీకి వెళ్లి యజమానిని నిలదీయగా, మొదట నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి దబాయించే ప్రయత్నం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత తప్పు ఒప్పుకుని, పొరపాటు జరిగిందని యజమాని సరిపెట్టే ప్రయత్నం చేసినట్లు ఆ అమ్మాయిలు తెలిపారు.

**అధికారుల పర్యవేక్షణ ఏక్కడ..?**

పట్టణంలోని బేకరీల్లో నిల్వ ఉంచిన, నాణ్యత లేని తినుబండరాలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన, ఫుడ్ సేఫ్టీ అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం వేలాది మంది వచ్చే బస్టాండ్ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నా మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి బేకరీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఆహార తనిఖీలు నిర్వహించాలని రామాయంపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హిందువు అంటే జగద్ బంధువు

**-హిందూ సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలి. ....**
**-సమ్మేళనం కార్యక్రమం**



**గాంధారి ఏప్రిల్ 3 (మహాప్రభ)**

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని వక్తలు వ్యాఖ్యానించారు. ముఖ్యఅతిగా పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ సోమయప్ప సద్గురు స్వామీజీ మాట్లాడుతూ.. అంటరాని నిర్మూలించి హిందువులంతా సంఘటితం తోసాగాలని,హిందూ ధర్మపరిరక్షణకు ప్రతి ఒక్కరూ



పాటుపడాలని, వేగంగా మార్పు చెందుతున్న సమాజంలో జీవిత విలువలను కలిసికట్టుగా కాపాడుకోవాలని అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రతి ఒకరిలో దైవభక్తిని పెంపొందించుకోవాలని, హిందూ సంప్రదాయాలను పాటించాలని, హిందూ ధర్మంలో తల్లికిగల ప్రముఖ స్థానాన్ని , కుటుంబ బాధ్యతల్లో మాతృమూర్తుల పాత్రని వివరించారు. ఆర్ఎస్ఎస్ ఇందు విభాగ్ కార్యవహ రాజులవర్ దిగంబర్ జి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ప్రాచీనమైనటువంటి భారతదేశంలో హిందూ సామ్రాజ్యాన్ని ఎందరో కూలదోయాలని చూశారని , ఎన్ని కుతంత్రాలు చేసినా భారతదేశాన్ని ఏమీ చేయలేదని, మన హిందూ దేశాన్ని కాపాడుకునే బాధ్యత మనపై ఉందని హిందూకి లోపల కులం బయట మనమందరం హిందువులం అన్ని అన్నారు. కార్యక్రమ ప్రారంభంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల గీతాలాపన అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రావు సాహెబ్ రావు, అధ్యక్షులు భాస్కర్ గౌడ్, సిద్ధి రాములు , కృష్ణ గౌడ్,శంకర్రావు ,దిలీప్ రావు , రవీందర్ గౌడ్, లక్ష్మణరావు, రాజు,భూపతి, స్థానికులు , వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల రథోత్సవం




**-భక్తి పారవశ్యంలో మునిగి తేలిన ప్రజలు**
**-స్వామి వారికి చక్రతీర్థ స్నానం**

**తూప్రాన్, ఏప్రిల్ 3.(మహాప్రభ)**
తూప్రాన్ పట్టణం భక్తి, సంప్రదాయం, రాజకీయ ఉత్కంఠల మధ్య అరుదైన దృశ్యానికి వేదికైంది. శతాబ్దాలుగా కొనసాగుతున్న సీతారాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవం ఈసారి మరింత వైభవంగా, కానీ రాజకీయ కల్లోలాల నడుమ జరిగింది. భక్తి పరవశంలో రథోత్సవ వైభవం శుక్రవారం ఉదయం జరగాల్సిన రథోత్సవం ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ, భక్తుల ఉత్సాహం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఆలయ ప్రాంగణం "జై శ్రీరామ్ -- జై జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగింది.విమాన రథం పుష్పాలతో అలంకరించి, సీతారామచంద్ర స్వామివారిని అద్భుతంగా శోభాయమానంగా అలంకరించి ఊరేగించారు.
యజ్ఞాలు, యాగాలు, ప్రత్యేక పూజల అనంతరం రథ చక్రాలు కదిలిన క్షణం భక్తుల కళ్లలో ఆనందబాష్పాలు మెరిశాయి. పెద్దలు, పిల్లలు, మహిళలు---అందరూ భక్తి పారవశ్యంలో రథాన్ని లాగుతూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. రాజకీయ రంగు పులుముకున్న ఆధ్యాత్మిక వేదిక
ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీకి విఘాతం కలిగించేలా ఈసారి రాజకీయ జోక్యం తీవ్ర చర్చనీయాంశమైంది. ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం రాజకీయ ఒత్తిళ్లతో వాయిదా పడింది. అధికార పార్టీ నేతల జోక్యం నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితర ప్రజాప్రతినిధులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. ఈ చర్యలపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "దేవాలయాల్లో రాజకీయాలు ఎందుకు?" "ఆనవాయితీ కాపాడాలి" అంటూ గట్టిగా నినదించారు.
**భారీ భద్రత -- ఉద్రిక్త వాతావరణం**
తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలోని 12 స్టేషన్ల నుంచి పోలీసులు, స్పెషల్ ఫోర్స్ కలిపి భారీ భద్రతను ఏర్పాటు చేశారు.
దాదాపు 95 మంది పోలీసులు, ముగ్గురు సి.ఐలు, ఉన్నతాధికారులు అక్కడ మోహరించారు.
ఒక దశలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.
**డీఎస్పీ జోక్యం -- భక్తుల విజయం**
ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో డీఎస్పీ నరేందర్ గౌడ్ సమయోచితంగా జోక్యం చేసుకున్నారు.
భక్తులతో మాట్లాడి పూర్వపు సంప్రదాయాల ప్రకారం రథోత్సవం నిర్వహించేందుకు ఒప్పించారు.
తరువాత హౌస్ అరెస్ట్‌లో ఉన్న చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్‌ను ఆలయానికి రప్పించి కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. ఈ పరిణామంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఆలస్యంగా అయినా రథోత్సవం ఘనంగా కొనసాగింది.
**సంప్రదాయం గెలిచింది -- భక్తి విజయం**
చివరకు యథావిధిగా రథోత్సవం నిర్వహించి, స్వామివారికి చక్రస్నానం చేసి ప్రత్యేక అలంకరణలతో ఊరేగించారు.
రాజకీయ ఉద్రిక్తతల మధ్య కూడా భక్తి గెలిచింది. సంప్రదాయం నిలిచింది. ఈ ఘటన తూప్రాన్ ప్రజలకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది దేవాలయాలు భక్తికి నిలయాలు... రాజకీయాలకు కాదు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, భక్తుల ఐక్యత ముందు అవన్నీ చెరిగిపోతాయని ఈ రథోత్సవం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్ లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయక్, బైరం సత్యలింగం, రాధా శ్రీనివాస్, మునిరాతి లక్ష్మీ, ఐలేని యాదవ్, ఆర్య వైశ్యసంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్త, నాయకులు జంగం యాదగిరి కుక్కల మల్లయ్య, బాధే వాసుదేవ్, రేపల్లె శంకర్, తలారి మల్లేష్, తలారి బీమరి సత్తయ్య, స్వర్గం వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహణ



**కామారెడ్డి ఏప్రిల్ 3 (మహాప్రభ)**
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్, దొడ్డి కొమురయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు." అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్, మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేషనల్ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో కోశాధికారిగా నియమితులైన గుద్దేటి ఆంజనేయులు...



**శివంపేట ఏప్రిల్ 3 (మహాప్రభ):**
శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుద్దేటి ఆంజనేయులు గత 26 సంవత్సరాల నుండి వాల్ పెయింటింగ్ ఆర్టిస్టుగా ప్రజలకు, ప్రభుత్వ రంగ సంస్థలకు , ప్రైవేటు రంగ సంస్థలకు సేవలందిస్తున్నారు. ఇప్పటివరకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి యూనియన్లలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తన వంతు కృషి చేస్తున్నారు. తాను అందించిన సేవలను గుర్తించి నేడు నేషనల్ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో కోశాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పదవిలో నియమించిన జాతీయస్థాయి యూనియన్ కు మరియు తనను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశంలో ఉన్న పెయింటింగ్ ఆర్టిస్టుల సమస్యలపై పోరాడడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# బొడ్డు మణెమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ ఏప్రిల్ 3( మహాప్రభ)**
దేవరకొండ మండలం తాటికొల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మయ్య భార్య బొడ్డు మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న బొడ్డు మణెమ్మ నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసీరామ్, వడత్య బాలు, సయ్యద్, గోపి తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్న యువ సర్పంచ్..



**శివంపేట ఏప్రిల్ 03 (మహాప్రభ):**
పిల్లుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం,మరియు మహిళా సంఘ భవనము భూమి పూజ,మరియు సీసీ రోడ్డు భూమి పూజ,కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, గ్రామ అభివృద్ధికి తోడు ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి ,పులుమామిడి నవీన్ గుప్తా ,పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి ,పిల్లుట్ల ఉప్ప సర్పంచ్ గొల్ల స్వామి , పాంబండ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి ,గోమరం సర్పంచ్ అంజనేయులు ,రూప్ల తండా సర్పంచ్ కిషన్ నాయక్ ,పెద్దపుల్లీ సతీష్, గొల్ల బిక్షపతి ,తలారి హనుమంతు, యూత్ ఉప్ప అధ్యక్షులు గుల్లయిగారు రవి, ఈరాన్ లచ్చయ్య , దాసరి కృష్ణ ,గుల్లయిగారి కిష్టయ్య , సాలె దశరత్ ,కొత్తపల్లి నాగయ్య , బోను లింగం , పిల్లి సత్తయ్య పెద్దపుల్లీ రాము ,ప్రవీణ్ , మహిళా సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మ దేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా -03ఏప్రిల్ (మహాప్రభ )**
పాపన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు,మిన్పూర్ మాజీ ఎంపీటీసీ బీస. గోపాల్ కుమారుడు సంతోష్ కుమార్ వివాహం సుధారాణితో మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్ శుక్రవారం ఘనంగా జరిగింది. అదేవిధంగా ఎంకేపల్లి గ్రామానికి చెందిన బద్రి లక్ష్మణ్ కూతురు వివాహం పొలంపల్లి పెంటయ్య ఫంక్షన్ హాల్ సంగాయ పేట్ లో జరిగింది, మరియు అబ్లాపూర్ గుండయ్య కుమారుడి వివాహం కొత్తపల్లిలోని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, రైతుబంధు మాజీ అధ్యక్షులు సోములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, రామతీర్థం సర్పంచ్ సాయి రెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ రావు, బద్రి. మల్లేశం,నాయకులు దుర్గయ్య, అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామంలో 10 లక్షల సిసి రోడ్డు పనులు ప్రారంభం

**-ఎమ్మెల్యే మదన్మోహన్ కృతజ్ఞతలు గ్రామస్తులు**



**గాంధారి ఏప్రిల్ 3 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం మేడిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమలు శుక్రవారం రోజున ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కృషితో 10 లక్షల సిసి రోడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్మోహన్, కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు గ్రామ సర్పంచ్ పిట్ల రోజా సుధాకర్ ఉప్ప సర్పంచ్ బస్సి చందా, వార్డ్ నెంబర్లు మాజీ సర్పంచ్ మల్లెబోయిన నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం డి అక్బర్, బస్సి పోతన్న, పిట్ల తిరుపతి, శబాద్దీన్ బిచ్చనాయక్, రాజగౌడ్, నరగౌడ్, వెంకట్రావు, గ్రామ పెద్దలు తిరుపతి పటేల్ పిట్ల నర్సింలు పొట్కూరి సాయిలు గూడెం శంకర్ పాల్గొన్నారు.

# కవల పిల్లల మృతి

**-- తండ్రిపై అనుమానాలు**



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 03 (మహాప్రభ):**
జూబ్లీనగర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కచ్చు శ్రీశైలం తన ఇద్దరు కవల కూతుళ్లను (గీతాంశీ, గీతాన్విక -- 4 సంవత్సరాలు) పొలంలోని బావిలో ముంచి చంపినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.భార్యాభర్తల మధ్య తరచూ కలహాలు జరుగుతుండగా, ఈరోజు సాయంత్రం పిల్లలను పొలానికి తీసుకెళ్లిన తండ్రి వారిని బావిలో ముంచాడని అనుమానిస్తున్నారు. గీతాంశీ శవం బయటకు తీయగా, గీతాన్విక ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలిస్తున్నారు.నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలాన్ని ఎసిపి విజయ్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలో శాంతి భద్రతల కోసం పోలీసులు భారీగా మోహరించారు. మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

# ఇంటి ఇంటికి సీపీఐ విరాళాల సేకరణ



**దేవరకొండ ఏప్రిల్ 3( మహాప్రభ)**
దేవరకొండ లోని సిపిఐ ఆధ్వర్యంలో" ఇంటింటికి సిపిఐ పార్టీ విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. 100 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ పార్టీకి ప్రజలు చేయూతనివ్వాలని జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికం టి సత్యం, పల్లా నరసింహారెడ్డి, తదితరులు పాల్గొని ప్రజల పక్షాన నిలిచే పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు

MAHAAPRABHA NEWS
జనరల్ న్యూస్
తెలుగు దినపత్రిక WWW.MAHAAPRABHA.COM
శనివారం 04-04-2026
నమస్తే మహాప్రభ

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**కరీంనగర్/హుస్నాబాద్/మంచిర్యాల/పెద్దపల్లి, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు జిల్లాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించగా, హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ బొమ్మకల్‌లో, మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో, పెద్దపల్లి కలెక్టరేట్‌లో కూడా జయంతి కార్యక్రమాలు జరిగాయి. అదనపు కలెక్టర్ చంద్రయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్, స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనలో భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని ప్రసంగాల్లో పేర్కొన్నారు. జిల్లాల వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ప్రజలు, సంఘాలు, అధికారులు కలిసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## శ్రీ యజ్ఞవరాహ స్వామి హిందూ సమ్మేళన సమితి ఆహ్వాన పత్రిక విడుదల



**కరీంనగర్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

: శ్రీ యజ్ఞవరాహ స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రాబోయే కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు చోలేటి రమేష్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రొఫెసర్ బోజు శ్రీనివాస్



**హుస్నాబాద్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ బోజు శ్రీనివాస్ శుక్రవారం దర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిషోర్, జిల్లా మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు




**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**


సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన ఇలియాజ్ ఖాన్ తన ట్రాక్టర్‌లో మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కరీంనగర్ రూరల్ పోలీసులు బొమ్మకల్ గ్రామంలోని రజ్విచామన్ వద్ద పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడిన వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని, ఎమ్మార్వో ముందు లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేస్తామని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# పవిత్ర గుడ్ ఫ్రైడే ఆరాధనలు

**దేవరకొండ ఏప్రిల్ 03 (మహాప్రభ)**

దేవరకొండ పట్టణంలో శుక్రవారం పవిత్ర గుడ్ ఫ్రైడే ఆరాధన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాల్లో క్రీస్తు యొక్క బోధలు, ఏసుక్రీస్తు శిలువ మరణ ధ్యానములు భక్తులు కొనసాగించారు. మిషన్ కాంపౌండ్ లోనే ఎంబి జైన్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవజనులు రెవరెండ్ వేణు పాస్టర్ ఏసుక్రీస్తు శిలువలోడుతూ మానవాళికి ఏడు మాటలు తెలియపరచాడని పేర్కొన్నారు. స్థానిక బాప్టిస్ట్ మందిరంలో నలభై రోజుల ఉపవాస ప్రార్థనలో కొనసాగిస్తూ ఉదయం నుండి మూడు గంటల వరకు సిలువ ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ జోసఫ్ ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు ప్రభువుల వారు మానవాళి కొరకై సిలువ త్యాగం చేశారని గుర్తు చేశారు. తోటి మానవుని ప్రేమించడమే కాకుండా ప్రపంచ మానవాళి రక్షణార్థమై క్రీస్తు ప్రభువు వారు సిలువలో ఏడు మాటలు పలికారని " తండ్రి వీరు ఏమి చేయుచున్నారు వీరికి తెలవదు గనుక క్షమించమని తెలిపారని అన్నారు. ఈ క్రమంలో ఏడు మాటలు సారాంశమును భక్తులకు వివరించారు. క్రీస్తు త్యాగం ప్రేమ మానవాళిపై ఎల్లప్పుడూ ఉందని తెలియపరిచారు. అనంతరం చల్లని పానీయములను భక్తులు స్వీకరించారు. స్థానిక బెతెస్త ప్రార్థన మందిరంలో పాస్టర్ రెవరెండ్ అబ్రహం దైవ సందేశాన్ని ప్రజలకు వినిపించారు. క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళి కొరకై ప్రేమ, శాంతి, సమాధానమని వివరించారు. స్థానిక ఒలివల ప్రార్థన మందిరంలో పాస్టర్ డేవిడ్ దైవ సందేశమును క్రీస్తు మానవాళి కొరకై చేసిన సిలువ మరణమును కొనియాడారు. మల్లె పల్లి లోని క్రీస్తు మందిరంలో పాస్టర్ ఎలిషా దైవ సందేశమును శుభశుక్రవారం విషయమై యేసు క్రీస్తు బోధనలు చేశారు. పాస్టర్ వంశీరాజ్ మానవులందరూ క్షమించే గుణం కలిగి జీవించాలని క్రీస్తు ప్రేమను కొనియాడారు. షిలోహు మందిరంలో పాస్టర్ దేవకుమార్ యేసుక్రీస్తు ప్రభువుల వారు సిలువలో మరణముంది మానవాళికి క్షమాపణ అందించారని తెలిపారు ఈ కార్యక్రమాలలో క్రైస్తవ భక్తులు పాల్గొని సిలువ పాటలు పాడుతూ ప్రభువును స్మరించుకున్నారు.

## డంప్‌యార్డ్ ప్రతిపాదనపై రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌కు వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్‌యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌ను కలిశారు. వారంలో రెండోసారి ఈ విషయంపై చర్చ జరగగా, డంప్‌యార్డ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రణవ్ మాట్లాడుతూ ఈ ప్రాంతం వ్యవసాయానికి మూలాధారమని, వేస్ట్ టు ఎనర్జీ యార్డ్ వల్ల ప్రజలతో పాటు పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జనావాసాల మధ్య కాకుండా వేరే చోటుకు ఈ యార్డ్‌ను తరలించాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని, దీనిపై ఎలాంటి ముందడుగు వేయొద్దని సూచించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ నరేందర్ ఈ అంశంపై చర్చిస్తామని భరోసా ఇచ్చారు.

## ఎల్.ఎమ్.డి వద్ద వివాహిత ఆత్మహత్యాయత్నని భగ్నం చేసిన పోలీస్ శాఖ

**కరీంనగర్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

కరీంనగర్ ఎల్.ఎమ్.డి డ్యామ్ పరిసరాల్లో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ వివాహితను లేక్ అవుట్ పోస్ట్ పోలీసులు సకాలంలో స్పందించి రక్షించారు. చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రాణి మనస్తాపానికి గురై నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. అనంతరం ఆమె స్వయంగా డయల్ 100కి సమాచారం అందించింది. కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందుకున్న వెంటనే ఆర్.ఎస్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డ్ శ్రీనివాస్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న రాణిని రక్షించి తమ వాహనంలోనే కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితురాలు చికిత్స పొందుతుండగా, ప్రాణాలకు ముప్పు లేదని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అనాథలకు సహాయం చేస్తే భగవంతునికి సేవ చేసినట్లే.

**--ఆర్డిటి అనాధాశ్రమానికి రూ. 25వేల ఆర్థిక సహాయం.**
**--వైసిపినాయకులు జక్కయ్య**



**మంత్రాలయం ఏప్రిల్ 03 (మహాప్రభ)**

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనాథ ఆశ్రమానికి 25 వేల ఆర్థిక సహాయం విరాళంగా అందించినట్లు వైసిపి సీనియర్ నాయకులు బుదూరు బుజ్జిగి జక్కయ్య తెలిపారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో ఆర్డిటి సంస్థ ఏరియా కోఆర్డినేటర్ కృష్ణయ్య,సి.ఓ నరసింహులు లైబ్రరీ అసిస్టెంట్ వీరస్వామిలకు, విరాళం అందజేసినట్టు జక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు సహాయం చేస్తే భగవంతునికి సహాయం చేసినట్టేనని అన్నారు. తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో రూ.200 కోట్ల అవినీతి కలకలం




**బాలాపూర్, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధన దుర్వినియోగం వెలుగులోకి రావడంతో డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది ఉద్యోగులను సస్పెండ్ చేశారు. గత రెండు సంవత్సరాల్లో రూ.200 కోట్ల మేర అవినీతి జరిగిందన్న ఆరోపణలు ప్రజల్లో కలకలం రేపుతున్నాయి. ఈ అక్రమాలు మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పదవీకాలంలోనే జరిగాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన ఇప్పటివరకు స్పందించకపోవడం మరింత చర్చనీయాంశమైంది. అనుభవం లేకపోయినా రూ.13 కోట్ల పనులు కాంట్రాక్టర్ అన్నాల రాజేందర్ రెడ్డికి అప్పగించడం కూడా అవినీతి నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బొర్ర రవి మాదిగ డిమాండ్ చేస్తున్నారు.

## తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం



**నల్లగొండ, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడానికి కట్టుబడి ఉన్నామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, నిజాం పాలనలో సామాజిక దోపిడికి వ్యతిరేకంగా పోరాడి 1946లో అమరుడైన కొమురయ్య పేరు తెలంగాణ రైతాంగ పోరాటాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నల్లచెరువు సర్పంచ్



**మాడుగుల, ఏప్రిల్ 03 (మహాప్రభ)**

మాడుగుల మండలం నల్లచెరువు గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాసిక లలిత మల్లయ్య, వార్డ్ సభ్యులు రాసిక సువర్ణ, అంజయ్య, బూతరాజు సురేష్, కట్ట పద్మ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో అన్నదానానికి రూ.2 లక్షల విరాళం

**మంత్రాలయం:ఏప్రిల్ 03 (మహాప్రభ)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో అన్నదానానికి ఆదోని పట్టణానికి చెందిన మీనప్ప అనే భక్తుడు రూ.2 లక్షల విరాళంగా ఇచ్చినట్లు శుక్రవారం మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలిపారు. వారికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# బిజినెస్

## ఈ ఎలక్ట్రిక్ బైక్‌పై రూ.60 వేలు తగ్గింపు.. ఒక్కసారి ఛార్జింగ్‌తో 500 కి.మీ రేంజ్!



ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు హవా కొనసాగిస్తున్నాయి. గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపాయి. అయితే మార్కెట్లో ఈ వాహనాలు వచ్చిన తర్వాత కొనుగోలు చేసేందుకు వాహనదారులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే ఫోర్ విల్లర్, టూ విల్లర్ వాహనాలు అందుబాటులోకి రాగా, మరిన్ని వాహనాలు మార్కరెట్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ ఓలా ఎలక్ట్రిక్ (రాశ్రీఝ తన ప్రీమియం మోటార్ సైకిల్ 'రోడ్‌స్టర్ శం 9.1kWh' ధరపై భారీగా తగ్గించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన బ్యాటరీ సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రకటించింది.ధర వివరాలు: పాత ధర: రూ.1,89,999, తగ్గిన తర్వాత ధర: రూ.1,29,999 (ఫ్లాట్ రూ.60,000 తగ్గింపు) ధర తగ్గడానికి ప్రధాన కారణం: ఓలా తన స్వంత 'గిగా ఫ్యాక్టరీ'లో తయారు చేసిన 4680 భారత్ సెల్‌ను ఈ బైక్‌లో వినియోగించింది. ఈ బ్యాటరీ సెల్స్ ఉత్పత్తి వేగవంతం కావడంతో తయారీ ఖర్చు తగ్గింది. ఆ ప్రయోజనాన్ని నేరుగా కస్టమర్లకే అందించాలని ఓలా నిర్ణయించింది.ఇందులో ఎన్నో ముఖ్యమైన ఫీచర్లు ఉన్నాయి. ఒకసారి ఛార్జింగ్ చేస్తే ఏకంగా 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని కంపెనీ చెబుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న #EndICEAge క్యాంపెయిన్ వల్ల ఈ బైక్‌కు మార్కెట్‌లో ఐదింతల డిమాండ్ పెరిగినట్లు కంపెనీ తెలిపింది. అయితే, ఈ తగ్గింపు ధర అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండదు. దీనిని ఒక పరిమిత సమయం (Limited Time Window) కోసం మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. ఏప్రిల్ 3న సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే ఈ పర్చేజ్ విండో తెరిచి ఉంటుంది.స్టాక్ లభ్యతను బట్టి భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడు కొనుగోలుకు అవకాశం ఉంటుందో కంపెనీ ఎప్పటికప్పుడు వెల్లడిస్తుంది. ఎలక్ట్రిక్ వాహన రంగంలో దూసుకుపోతున్న ఓలా, ఈ భారీ తగ్గింపుతో పెట్రోల్ బైక్ వినియోగదారులను తన వైపు తిప్పుకోవాలని చూస్తోంది.

## కరిగిపోతున్న విదేశీ నిల్వలు..
# మరో రూ.లక్ష కోట్లు డౌన్

**ముంబై,**
విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. రూపాయి విలువ పాతాళానికి పడిపోవడంతోపాటు విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ అంతకంతకు పడిపోవడంతో ఫారెక్స్ రిజర్వుల భారీగా పడిపోతున్నాయి. మార్చి నెల చివరివారంలో ఫార్సె రిజర్వులు 10.288 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.లక్ష కోట్లు) తరిగిపోయి 688.058 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 11.414 బిలియన్ డాలర్లు పడిపోయిన విషయం తెలిసిందే. మొత్తంగా వరుసగా రెండు వారాల్లో రిజర్వులు 22 బిలియన్ డాలర్లు పడిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో రికార్డు స్థాయి 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్న ఫారెక్స్ రిజర్వులు గడిచిన నెల రోజుల్లోనే



30 బిలియన్ డాలర్ల స్థాయిలో పతనం చెందాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా రూపాయి కరెన్సీ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నది.మార్చి 27తో ముగిసిన వారాంతానికిగాను విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు సెంట్రల్ బ్యాంక్ తాజాగా వెల్లడించింది. డాలరేతర కరెన్సీలు అయిన యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడం వల్లనే విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తులు తరిగిపోయాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే పసిడి రిజర్వులు మరింత తగ్గాయి. 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు వెల్లడించింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ మాత్రం 17 మిలియన్ డాలర్లు ఎగబాకి 18.649 బిలియన్ డాలర్లకు చేరుకోగా, ఐఎంఎఫ్ వద్ద నిల్వలు 17 మిలియన్ డాలర్లు తగ్గి 4.816 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# బీఎఫ్ఎస్ఐలో నకిలీల బాగోతం

**-ప్రతి 10 ఉద్యోగ దరఖాస్తుల్లో ఒకదాంట్లో ఉండేది తప్పుడు సమాచారమే**
**-బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆథ్‌బ్రిడ్జ్ నివేదికలో వెల్లడి**




**న్యూఢిల్లీ,**
బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఉద్యోగార్థులు దాఖలు చేసే ప్రతి 10 దరఖాస్తుల్లో ఒకటికిపైగా తప్పుడు సమాచారంతోనే ఉంటున్నాయని ఓ తాజా నివేదికలో తేలింది. వేతనం, అనుభవం, గత సంస్థల నుంచి ఎందుకు బయటకు వచ్చారు? వంటి వివరాల్లో దరఖాస్తుదారులు అసలు నిజం చెప్పట్లేదని బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆథ్‌బ్రిడ్జ్ తమ రిపోర్టులో పేర్కొన్నది.గత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో నకిలీ సర్టిఫికెట్లు, డిగ్రీలతోపాటు యూజీసీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన ఇన్‌స్టిట్యూషన్లను పేర్కొనడం సర్వసాధారణంగా కనిపించిందంటూ 'వర్క్‌ఫోర్స్ ఫ్రాడ్ ఫైల్స్' పేరిట రూపొందించిన ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా, ఇన్-హౌస్ వెరిఫికేషన్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించి గత ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య లక్షలాది వైట్ కాలర్, గిగ్ వర్కర్స్ డాటాను పరిశీలించామని ఆథ్‌బ్రిడ్జ్ వ్యవస్థాపక సీఈవో అజయ్ ట్రెహాన్ ఈ సందర్భంగా వెల్లడించారు

## ఆ ఒక్క కారణంతోనే ముంబైని వదిలేశా.. ఇంటర్వ్యూలో టెండూల్కర్ షాకింగ్ కామెంట్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జట్టుకు ఆడుతున్న ఆటగాళ్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ ఈసారి తనకు మరిన్ని అవకాశాలు వస్తాయనే ఆశాభావంతో ఉన్నాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడుతున్న ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని ఎందుకు వీడాల్సి వచ్చిందో చెప్పేశాడు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడుపంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కు ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ ఈసారి తన ముద్ర వేయాలనుకుంటున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని వీడడానికి దారి తీసిన కారణాలను వెల్లడించాడు. శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్‌లో తన మనసులోని మాటల్ని, బాధను వెళ్లగక్కాడీ యంగ్‌స్టర్.ముంబై ఇండియన్స్ తరఫున మీరు కొన్ని మ్యాచ్‌లు ఆడారు. మీ స్వింగ్ కూడా బాగుంది. మీకు మరిన్ని అవకాశాలు వస్తామని ఊహించి ఉంటారు కదా? అని అడిగిన ప్రశ్నకు




అర్న్?న్ ఏ ఆటగాడైనా సరే అలాగే అనుకుంటారు. ఎవరూ కూడా బెంచ్ మీద కూర్చోవాలని కోరుకోరు. అయితే.. అవకాశం వచ్చినప్పుడు బాగా కష్టపడి అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది' అని అర్జున్ తెలిపాడు. ఆది నుంచి వివాదాస్పదమవుతున్న ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధనపై కూడా అర్జున్ తన అభిప్రాయం పంచుకున్నాడు. ఆల్‌రౌండర్ అయినందున ఈ నియమాన్ని వ్యక్తిగతంగా తాను వ్యతిరేకిస్తానని అతడు అన్నాడు. 'ఏ ఫార్మాట్‌లోనైనా పదకొండు మందిని ఎంచుకొని ఆడాల్సి ఉంటుంది. కానీ, ఐపీఎల్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నియమం ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో, ఇతర దేశాల లీగ్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధన లేదు. ఈ నియమంతో ఆల్‌రౌండర్లకు అవకాశాలు రావడం లేదు. కాబట్టి.. వ్యక్తిగతంగా నేను ఈ నియమాన్ని వ్యతిరేకిస్తాను' అని అర్జున్ వెల్లడించాడు.

**5 మ్యాచుల్లో 3 వికెట్లు**

తొలి మ్యాచ్‌లో తమ జట్టు ఓటమిపై స్పందించిన అతడు .. లకో?్న మిడిలార్డర్ పటిష్టంగా ఉందని, టీర్నోలో తాము పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇప్పటివరకూ 5 ఐపీఎల్ మ్యాచుల్లో అర్జున్ 3 వికెట్లు తీశాడంతే. అతడి అత్యుత్తమ ప్రదర్శన.. 1/9.

# స్పోర్ట్స్


## అభిషేక్ శర్మకు జరిమానా..
## మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్



కోల్‌కతా
ఐపీఎల్‌లో కోల్‌కతాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు సూపర్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో 65 రన్స్ తేడాతో ఎస్ఆర్‌హెచ్ విజయం నమోదు చేసింది. అయితే హైదరాబాదీ బ్యాటర్ అభిషేక్ శర్మ(గూఎప్త్రఅంప్త్రవని రాష్ట్రుతీఝ)కు ఈ మ్యాచ్‌లో ఫైన్ పడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిన ఘటనలో అతనికి ఓ డీమెరిట్ పాయింట్ కూడా వచ్చింది. మ్యాచ్ ఫీజులో అతనికి 25 శాతం జరిమానా విధించారు. ఆర్టికల్ 2.3 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ విధించిన జరిమానాను ఆమోదించాడు. ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 ఉల్లంఘనలకు పాల్పడితే, మ్యాచ్ రిఫరీ నిర్ణయమే ఫైనల్ అవుతుంది.ఈ మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 21 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారీ స్ట్రోక్స్‌తో అలరించాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. ముజర్బానీ బౌలింగ్‌లో భారీ హుక్ షాట్‌కు ప్రయత్నించాడు అభిషేక్. అయితే అతను కొట్టిన బంతిని వరుణ్ చక్రవర్తి డీప్‌లో అందుకున్నాడు. ఆ క్యాచ్‌పై థార్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. టీవీ అంపర్ నితిన్ మీనన్ ఇచ్చిన నిర్ణయంపై అభిషేక్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో.. టీవీ అంపైర్‌ను అభిషేక్ తప్పుపట్టాడు. ఈ ఘటనలో ఐపీఎల్ చర్యలు తీసుకున్నది. హైదరాబాదీ ప్లేయర్‌కు జరిమానా విధించింది.

# ఆర్‌సీబీతో మ్యాచ్‌కు ధోని రీఎంట్రీ..?

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగబోయే మ్యాచ్ కోసం చిన్నస్వామి స్టేడియం సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌ను చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ధోనీ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. అందుకే, అతనికి రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చారు. అయితే, ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళురుతో జరిగే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో చెన్నై ఘోర పరాజయం చవిచూసింది. నేడు (ఏప్రిల్ 3) చెన్నై, పంజాబ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సీఎస్‌కే చూస్తోంది. ధోనీ కొంత మార్గదర్శకత్వం అందించి ఉంటాడని ప్రేక్షకులు భావిస్తున్నారు. అయితే, అతను నేటి మ్యాచ్‌కు



అందుబాటులో ఉంటాడా లేదా అనేది సందేహాస్పదంగా ఉంది. ధోనీ ఇటీవల అక్కడ ఒక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇది అభిమానులకు శుభవార్త. చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉంటే జట్టును కాపాడటానికి ధోనీ బరిలోకి దిగవచ్చని ఈ రోజుకీ అంటున్నారు. అలాంటప్పుడు, బెంగాల్‌లో జరగనున్న మ్యాచ్‌కు ధోనీ హాజరవుతాడు. ఆర్‌సీబీ, సీఎస్‌కేల మ్యాచ్ అయినా, అభిమానులు దానిని బద్ధ శత్రువుల మధ్య పోరుగా భావిస్తారు. గత సీజన్‌లో, ఆర్‌సీబీతో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ చెన్నై ఓడిపోయింది. ఈసారి కూడా అదే ఫామ్‌ను కొనసాగించాలని చెన్నై యోచిస్తోంది.




# కొత్త మూవీని ప్రకటించిన సాయిదుర్గా తేజ్

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు సాయి దుర్గా తేజ్. తాజాగా ఆయన ఒక కొత్త మూవీని ప్రకటించారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న సుజీత్, సందీప్ ల దర్శకత్వంలో సాయిదుర్గా తేజ్ హీరోగా ఈ చిత్రం రానుంది. 'ఎస్‌డీటీ 19' వర్కింగ్ టైటిల్‌తో దీన్ని అధికారికంగా ప్రకటించారు. 'యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకు అందని శక్తులు.. అత్యంత శక్తిమంత ప్రయాణమిది' అని క్యాప్షన్‌తో దీనిపై పోస్ట్ పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ప్రస్తుతం సాయిదుర్గా తేజ్ 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు)తో బిజీగా ఉన్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి. దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. దీనిపై ఇటీవల ఈ హీరో మాట్లాడుతూ.. బ్రో' తర్వాత ఖరారైన నా రెండు సినిమాలు ఆగిపోయాయి. ఆ తర్వాత ఇందులో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా కోసం నా సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా కష్టపడుతున్నా. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా నా కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని అన్నారు.



మోడ్రన్ డ్రెస్‌లో అందాల అనన్య నాగళ్ల..




# ఓటిటిలోకి ఎస్ సరస్వతి మూవీ

వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్. సరస్వతి'. గత నెల మార్చి 6న థియేటర్లలో విడుదలై ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అడుగుపెట్టింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రకాశ్ రాజ్, ప్రియమణి, జీవా, మురళీ శర్మ, రావు రమేశ్, రాధికా శరత్‌కుమార్ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. కథ విషయానికి వస్తే, లక్ష్మి అనే ఓ అనాథ మహిళ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన కూతురు 'ఎస్. సరస్వతి'ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంది. అయితే ఆగస్టు 15న తన కూతురిని స్కూల్లో దించి ఉద్యోగానికి వెళ్లిన లక్ష్మి.. ఆ తర్వాత తన కూతురు కనిపించడం లేదని, స్కూల్లోనే ఆమెపై అఘాయిత్యం జరిగిందని పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు విచారించగా అసలు అలాంటి పాపే ఆ స్కూల్లో లేదని తేలడంతో కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ ఆ పాప ఏమైంది, లక్ష్మి చెబుతున్నది నిజమా లేక ఇదంతా ఆమె భ్రమా అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సాగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు నేరుగా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.



# ఒత్తిడిని తట్టుకునే చిట్కాలతో ముందుకు సాగుతా: శ్రీలీల

పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయని నటి శ్రీలీల తన అనుభవాలను పంచుకున్నారు. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం అని శ్రీలీల తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.

# ఆది కొత్త సినిమా సైరాబాను

## క్లాప్ కొట్టిన నటుడు కిరణ్ అబ్బవరం




టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా మరియు ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.

# పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా

## నటి మాళవికా మోహనన్



ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని అని మాళవిక రాసుకొచ్చారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com